జగిత్యాల జిల్లాలో ఓట్ల వివరాలు

జిల్లాలో మొత్తం ఓట్లు	6,99,203
పురుషులు	3,37,919
మహిళలు	3,61,254
పోలైన మొత్తం ఓట్లు	5,35, 997
పురుషులు	2,42,840
మహిళలు	2,93,140
ఓటేసిన పురుషులు	
వందకు	71.86 శాతమే
మహిళలు	81.14

జగిత్యాలలో 76.65% పోలింగ్

- గతంతో పోల్చితే స్వల్ప తగ్గుదల
- మూడు నియోజకవర్గాల్లోనూ అదే పరిస్థితి

జగిత్యాల నమస్తే తెలంగాణ, డిసెంబర్ 2: జిల్లాలో గురువారం జరిగిన శాసనసభ ఎన్నికల్లో 76.65 శాతం పోలింగ్ నమోదైంది. జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో ఉన్న 785 పోలింగ్ బూత్‌లో 5,35,980 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, జిల్లా వ్యాప్తంగా సగటున 76.65 శాతం పోలింగ్ నమోదైంది. జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల నియోజకవర్గాల పరిధిలో 785 పోలింగ్ బూతులు ఉండగా, 6,99,203 మంది ఓటర్లు ఉన్నారు. జిల్లాలో మహిళా ఓటర్ల సంఖ్య పురుషుల ఓటర్ల సంఖ్య కంటే అధికంగా ఉండగా, పోలింగ్ విషయంలోనూ వారు తమ అధిపత్యాన్ని ప్రదర్శించారు. 3,37,919 మంది పురుష ఓటర్లు జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో ఉండగా, కేవలం 2,42,840 మంది మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులకు సంబంధించి కేవలం 71.86 శాతం పోలింగ్ నమోదు కావడం గమనార్హం. అదే మహిళా ఓటర్ల విషయంలో పురుషుల ఓటింగ్‌కు భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లాలో మహిళా ఓటర్లు 3,61,254 మంది ఉండగా, 2,93,140 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళలు పెద్ద ఎత్తున ఓటు వేసేందుకు తరలిరావడంతో 81.14 శాతం పోలింగ్ నమోదైంది.

జగిత్యాలలో 75.42 శాతం ఓటింగ్

జగిత్యాల నియోజకవర్గంలో 2,31,468 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 1,11,720 మంది పురుషులు, 1,19,728 మంది మహిళా ఓటర్లు, 20 మంది థర్డ్ జండర్ ఓటర్లున్నారు. 254 బూత్‌ల పరిధిలో జరిగిన ఎన్నికల్లో 78,920 మంది పురుషులు ఓటు హక్కును వినియోగించుకోగా, 95,651 మంది మహిళా ఓటర్లు త మ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక 13 మం ది థర్డ్ జండర్ ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా నియోజకవర్గంలో 1,74,584 ఓట్లు పోల్ అయ్యాయి. పురుషులకు సంబంధించి 70.64 శాతం, మహిళలకు 79.89 శాతం పోలింగ్ నమోదైంది.

ధర్మపురి నియోజకవర్గంలో 79.01 శాతం

ధర్మపురి నియోజకవర్గంలో 79.01 శాతం పోలింగ్ నమోదైంది. నియోజకవర్గంలో 1,11,172 మంది పురుష ఓట్లు, 1,15,702 మంది మహిళా ఓటర్లు, ఆరుగురు థర్డ్ జండర్ ఓటర్లతో కలిపి మొత్తం 2,26,880 మంది ఓటర్లు ఉన్నారు. 269 బూత్‌ల పరిధిలో జరిగిన పోలింగ్‌లో 83,567 మంది పురుషులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. 95,704 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులకు సంబంధించి 75.16 శాతం పోలింగ్ నమోదు కాగా, మహిళలకు సంబంధించి 82.71 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తంగా నియోజకవర్గంలో 1,79, 271 మంది ఓటర్లు ఓటు వేయడంతో 79.01 శాతం పోలింగ్ నమోదైంది.

కోరుట్లలో 75.62 శాతం పోలింగ్

కోరుట్ల నియోజకవర్గంలో 75.62 శాతం పోలింగ్ నమోదైంది. నియోజకవర్గంలో 1,15,027 మంది పురుష ఓటర్లు ఉండగా, 1,25,824 మంది మహిళా ఓటర్లు, నలుగురు థర్డ్ జండర్ ఓటర్లు ఉన్నారు. 262 పోలింగ్ బూత్‌ల పరిధిలో పోలింగ్ జరిగింది. 80,353 మంది పురుషులు ఓటు వేయగా, 1,01,785 మంది మహిళలు, ఇద్దరు థర్డ్ జండర్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషుల్లో 69.85 శాతం పోలింగ్ నమోదు కాగా, మహిళల్లో 80.89 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తంగా నియోజకవర్గంలో 1,82,140 మంది ఓటర్లు ఓటు వేయడంతో 75.62 శాతం పోలింగ్ నమోదైంది.

బాధిత కుటుంబాల పరామర్శ

గాయపడిన శ్రీధర్‌తో మాట్లాడుతున్న సంజయ్ కుమార్, ఎల్ రమణ

జగిత్యాల, డిసెంబర్ 1: జిల్లా కేంద్రంలోని గంజ్ రోడ్డు 44వ వార్డుకు చెందిన కొండ శ్రీధర్ ప్రమాదవశాత్తు గాయపడగా, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ శుక్రవారం పరామర్శించారు. ప్రమాదం ఎలా జరిగింది అని శ్రీధర్‌ను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షుడు గట్టు సతీశ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

పోతారం గ్రామంలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న సంజయ్ కుమార్

సారంగాపూర్, డిసెంబర్ 1: లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ శేఖర్ తండ్రి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను శుక్రవారం జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్ పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పోతారం గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ బియ్యాల అంజలి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్, నాయకులు, యూత్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి విరాళం

విరాళాన్ని అందజేస్తున్న భక్తుడు

కొడిమ్యాల, డిసెంబర్ 1: మండలకేంద్రంలో నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి అదే గ్రామానికి చెందిన కంచర్ల కార్తీక్-తేజస్వి కుమారుడు శ్రీయాన్, వీరి తల్లి అంజమ్మ (తండ్రి కీర్తిశేషులు శ్రీనివాస్) జ్ఞాపకార్థం శాశ్వత చందాదారులుగా రూ.25,116 విరాళాన్ని అందజేశారు. ఆలయానికి విరాళం అందజేసిన దాతలకు అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో దాతలు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఆక్వా కల్చర్ ఇన్ అగ్రికల్చర్‌లో విద్యార్థుల ప్రతిభ

జగిత్యాల రూరల్, డిసెంబర్ 1: జగిత్యాల రూరల్ మండలంలోని ధరూర్‌లో మౌంట్ కార్మెల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు జస్మిత, అక్షితలు ఎన్వీరాల్ మెంట్ సైన్‌లో ఆక్వా కల్చర్ ఇన్ అగ్రికల్చర్‌లో ప్రతిభ చూపారు. మంచిర్యాల జిల్లాలో జరిగిన కార్మెల్ అకాడమీ కాంక్లేవ్‌లో కార్మెల్ విద్యా సంస్థలకు చెందిన సుమారు 30 మంది పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్విరాన్‌మెంట్ సైన్స్ టీం నేపథ్యంలో ప్రదర్శించిన ఆక్వా కల్చర్ ఇన్ అగ్రికల్చర్ అనే ప్రాజెక్ట్ ప్రథమ బహుమతి గెల్చుకున్నారు. విద్యార్థులకు సర్టిఫికెట్లతో పాటు రూ.6వేలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

చల్మెడను కలిసిన కథలాపూర్ నేతలు

చల్మెడతో మాట్లాడుతున్న బాపురెడ్డి, హరిచరణ్‌రావు, భూమయ్య

కథలాపూర్, డిసెంబర్ 1: వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును శుక్రవారం కథలాపూర్ మండల నేతలు వేములవాడలో కలిశారు. అసెంబ్లీ ఎన్నికల తీరుపై చర్చించారు. మండలంలోని గ్రామాలవారీగా పోలైన ఓట్లు వారి సరళి వివరాలపై చర్చించారు. ఎన్నికలు జరిగిన తీరుపై అంచనాలు వేశారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జడ్పీ వైస్‌చైర్మన్ వొద్దినేని హరిచరణ్‌రావు, జడ్పీటీసీ నాగం భూమయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

త్రిశక్తీ మాత ఆలయంలో చండీహోమం

కోరుట్ల, డిసెంబర్ 1: పట్టణంలోని గణేశ్ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో శుక్రవారం త్రిశక్తీ మాత ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా సామూహిక చండీ హోమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు శివ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. సుమారు 150 జంటలు సామూహిక చండీ హోమంలో పాల్గొన్నారు. అనంతరం పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ సుఖంగా జీవించాలని హోమం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు కటుకం గణేశ్, గజ్జెల్లి శంకర్, ప్రభాకర్, కార్తీక్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

చండీ హోమంలో పాల్గొన్న మహిళలు, భక్తులు

'ఎయిడ్స్ అంటువ్యాధి కాదు'

జగిత్యాల, డిసెంబర్ 1: ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని నలంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీపాద నరేశ్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ డేను పురస్కరించుకొని నలంద డిగ్రీ, పీజీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్‌తో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ప్రజలకు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సురేశ్, ప్రోగ్రాం అధికారి జగదీశ్వర్, అధ్యాపకులు జాన్, శేఖర్, మనోహర్, రవీందర్, పీడీ స్వామి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జ్యోతిలక్ష్మి

జగిత్యాల టౌన్, డిసెంబర్ 1: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం, మహిళా సాధికారత విభాగం, హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ డేను పురస్కరించుకొని అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్, అసోసియేట్ ప్రొఫెసర్ ఏ జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ, ఎయిడ్స్ చికిత్స కన్నా నివారణ మార్గమే మేలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జగిత్యాల జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ పడాల తిరుపతి, మాజీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కే కిరణ్మయి, మహిళా సాధికారత విభాగ కన్వీనర్ స్వరూపారాణి, జ్యోత్స్న, ఇర్ఫానా, సంగీత, వీణ, వెంకటసాయి, సంతోష్, లక్ష్మి, నర్సయ్య, నర్సింగరావు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొడిమ్యాల, డిసెంబర్ 1: మండల కేంద్రంలోని ప్రభుత్వం జూనియర్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ డేను పురస్కరించుకొని శుక్రవారం అవగాహన సమావేశం నిర్వంచారు. ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ డాక్టర్ పోతరవేణి తిరుపతి మాట్లాడుతూ, ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ఎయిడ్స్ వ్యాధికి ఎలాంటి మందు లేదని, నివారణ ఒక్కటే మార్గం అని అన్నారు. సమావేశంలో కళాశాల అధ్యాపకులు ఎం ప్రవీణ్ కుమార్, వలంటీర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో డ్రై డే

కోరుట్ల రూరల్, డిసెంబర్ 1: మండలంలోని అన్ని గ్రామాలో డ్రై డే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. గ్రామాల్లోని ఇంటింటికీ తిరుగుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వకుండా చూసుకోవాలని, తడి, పొడి చెత్తను పారిశుధ్య సిబ్బందికి అందించాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.